W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

23-1-2026






## రామదాసుకు పట్టువస్త్రాలు సమర్పించిన వారసులు

శ్రీ భక్తరామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా పదో తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు గురువారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే జయంతి ఉత్సవాల సందర్భంగా రామదాసుకు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు . నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించారు.




## ఆకాష్ అద్భుతం

ఖమ్మం మట్టిలో పుట్టిన ప్రతిభ ప్రపంచ వేదికపై మెరిసింది. నగరానికి చెందిన గోగినేని ఆకాష్ రూపొందించిన "లూనా" అనే నాలుగు నిమిషాల షార్ట్ ఫిల్మ్, ఖమ్మం జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. చిన్నప్పటి నుండి సినిమా రంగంపై ఉన్న మక్కువను, తన వృత్తిపరమైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాన్ని జోడించి ఆకాష్ సృష్టించిన ఈ దృశ్య కావ్యం ఇప్పుడు సినీ ప్రముఖుల ప్రశంసలు అందుకుంటోంది.




## సమ్మక్క తల్లిని దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే

మండల పరిధిలోని పడమట నర్సాపురంలో జరుగుతున్న సమ్మక్క సారక్క తల్లుల జాతర రెండవ రోజు కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గురువారం ఆదివాసి సాంప్రదాయాలతో గద్దె పైకి వస్తున్న సమ్మక్క తల్లికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివాసి సాంప్రదాయ కొమ్ము నృత్యంతో ఘనస్వాగతం పలికారు.




# అభ్యర్థులపై కుస్తీ

## మునిసిపల్ ఎన్నికలపై ముమ్మర కసరత్తు

## దరఖాస్తులు.. సర్వేలు.. సన్నాహక సమావేశాలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మునిసిపాలిటీలపై ప్రధాన రాజకీయపార్టీలు ఫోకస్ పెట్టాయి. ముందే రిజర్వేషన్లు ఖరారుకావడం, ఇంకా నోటిఫికేషన్ రాకపోవడంతో అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. అధికారపార్టీ ఓవైపు దరఖాస్తులను స్వీకరిస్తుం డడంతో పాటు ఇప్పటికే సర్వే టీమ్ లను కూడా రంగంలోకి దింపాయి. మంత్రులు ఎక్కడ ఉన్నా.. మునిసిపాలిటీలపై ఓ కన్నేసి నేతలతో మాట్లాడుతున్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యేలు గ్రౌండ్ లో చుట్టేస్తున్నారు. జిల్లాలోని ఏకైక కార్పోరేషన్ కొత్తగూడెంతో పాటు తొలిసారి మునిసిపాలిటీగా మారిన ఎదులాపురం, సత్తుపల్లి, మధిర, వైరా, అశ్వారావుపేట, ఇల్లందు మునిసిపాలిటీలపై రాజకీయ పార్టీలు తమ రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శిస్తు న్నాయి. కొత్తగూడెం కార్పోరేషన్ పై బీఆర?స్ గట్టిగా ఫోకస్ పెట్టింది. ఇక కాంగ్రెస్, బీఆరస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీలు ప్రధానంగా మునిసిపల్ బరిలో తలపడేందుకు సై అంటు న్నాయి. సీపీఐ తరుపున ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా అధ్యక్షుడు సాబీర్ పాషాలు వ్యూహాత్మక ఎత్తులు వేస్తున్నారు.

మహా నెట్ వర్క్





## రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజీ ప్రాంగణంలో ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పాల్వంచ డీఎస్పీ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, యువత విద్యతో పాటు సమాజంపై బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. వేగం కంటే గమ్యాన్ని క్షేమంగా చేరుకోవడమే నిజమైన విజయం అని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని హెచ్చరించారు. హెల్మెట్, సీట్?బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువతే బలవుతుందని, చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని అన్నారు. ట్రాఫిక్ నియమాలు శిక్షల కోసం కాకుండా ప్రజల ప్రాణాల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ అధికారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక భద్రతా అవగాహన మాక్ డ్రిల్



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండల కేంద్రంలోని ఎ.హెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద నివారణపై అవగాహన మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలు, అగ్నిమాపక యంత్రాల వినియోగ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. ముఖ్యంగా ఆసుపత్రుల వంటి సున్నిత ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలి, రోగుల భద్రతను ఎలా కాపాడాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక యంత్రాలను సరైన విధంగా ఉపయోగించడం, పొగ వ్యాప్తి సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, విద్యుత్ కారణంగా జరిగే అగ్ని ప్రమాదాల నివారణపై కూడా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ రాధరుక్మిణి, డాక్టర్స్, నర్సింగ్ సూపర్డెంట్ వర్ధిని, మరియు నర్సింగ్ ఆఫీసర్స్, శానిటేషన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ గురువారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రమదానం సమిష్టి భోజనం కార్యక్రమాన్ని పరిశీలించారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రత వాడకం లేని పరికరాలను తొలగించిన విధానంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్?లో నూతనంగా ఏర్పాటు చేసిన మీటింగ్ హాల్ నిర్వహణపై సమీక్ష నిర్వహించి అక్కడ జరుగుతున్న పనితీరును నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డెమో నాగలక్ష్మి, డిపిఎంఓ మోహన్, డిపియు సలితతో పాటు వైద్యులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు,మాజీ ఎంపీ నామ





**కారేపల్లి, మహా:** ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలోని గాదెపాడులో గుండెపోటుతో మృతి చెందిన బీఆర?స్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి కుటుంబానికి బిఆర?స్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని రాజ్యసభ సభ్యుడు ముద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. మృతుడు కృష్ణారెడ్డి స్వగ్రామమైన గాదెపాడుకు వారిద్దరు వేరువేరుగా చేరుకొని భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి,ధైర్యం చెప్పారు. ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, టిఆర?స్ జిల్లా యూత్ విభాగం నాయకులు ముత్యాల వెంకట అప్పారావు,మాజీ జెడ్పీటిసి ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,బీఆర?స్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ధరావత్ మంగీలాల్,అడప పుల్లారావు, బానోత్ దేవుల నాయక్, హనుమకొండ రమేష్, కొండబోయిన నాగేశ్వరరావు, తాత వెంకన్న,గడిపర్తి వీరన్న, నానబాల మల్లయ్య, సత్యనారాయణ, పంతులు నాయక్, నామ వెంట బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు,గొట్టేటి మాధవరావు, వాకధాని కోటేశ్వరరావు,బత్తుల శ్రీనివాసరావు, హనుమ కొండ రమేష్,కోటా చారి,డొంకెన రవీందర్,సోమందుల నాగరాజు, గంగరబోయిన సత్యం,ముజ్జు,పేర్ని వెంకటేశ్వర్లు, నాగేశ్వం౯రావు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

### ఉద్యమకారుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ నామ

కారేపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో మృతి చెందాడు.దీంతో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వరరావు గురువారం కారేపల్లిలోని జడల నివాసానికి చేరుకొని చిత్రపటానికి నివాళులర్పించి వెంకటేశ్వర్లు సతీమణి మాజీ ఎంపిటిసి జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# పాఠశాలల్లో శుభ్రత వాతావరణం కనిపించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** మార్కోడు గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం తరగతి గదులు హాస్టల్ గదులు మరుగుదొడ్లు డైనింగ్ హాల్ తదితర మౌలిక వసతులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశీలన సమయంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, తక్షణమే చర్యలు తీసుకొని నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాల భవనంలో లికేజీ సమస్య ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్?ను పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్లు, వంట నిర్వహణ విధానాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన రుచికరమైన భోజనం తప్పనిసరిగా అందించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వంటకట్టెలపై ఆధారపడుతున్న పరిస్థితిని గమనించిన కలెక్టర్ గ్యాస్ సరఫరా ఏర్పాట్లకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మూడవ ఆరవ ఎనిమిదవ తరగతుల గదులను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యను అభ్యసించడంలో శ్రద్ధ చూపాలని జీవిత లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమయాన్ని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలను పరిశీలిస్తూ బోర్డుపై రాయించి పుస్తకాలు చదివించి వారి అభ్యాస స్థాయిని పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షిత వాతావరణంతో పాటు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, పోషకాహారం తప్పనిసరిగా అందాలని తెలిపారు. పాఠశాలల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని, చిన్న లోపం కూడా విద్యార్థుల ఆరోగ్యం భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు.

# పులి వేట

# ఆగని రక్తపాతం

- ఐదు రోజుల్లో ఐదు గోవులు మృత్యువాత
- అశ్వారావుపేట-ఏలూరు సరిహద్దుల్లో పెద్దపులి సంచారం
- కావడిగుండ్ల, నాగులగూడెం వద్ద వరుస దాడులు
- బుట్టాయిగూడెం మండలంలో పగ్ మార్కుల గుర్తింపు
- అటవీ ప్రాంతాలకు వెళ్లొద్దంటూ అధికారుల హెచ్చరిక









అశ్వారావుపేట, జనవరి 22, మహా : అశ్వారావుపేట అటవీ ప్రాంతం నుంచి ఏలూరు జిల్లా పరిధి వరకు పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. తెలంగాణ--ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న గోవులపై దాడులు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఐదు రోజుల వ్యవధిలో ఐదు గోవులు పెద్దపులి దాడిలో మృత్యువాత పడటం తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల గ్రామ పరిసరాల్లో ఇటీవల గోవులపై దాడి జరగగా, మరుసటి రోజే నాగులగూడెం సమీపంలో మరో ఘటన చోటుచేసుకుంది. ఈ వరుస దాడులతో ఈ ప్రాంతంలో రెండు పెద్దపులులు సంచరిస్తున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, కావడిగుండ్ల అటవీ ప్రాంతం నుంచి పెద్దపులి ఏలూరు జిల్లా పరిధిలోకి ప్రవేశించినట్లు అటవీ శాఖ అధికారికంగా వెల్లడించింది. బుట్టాయిగూడెం మండలంలోని అంతర్వేదిగూడెం, నాగులగూడెం పరిసరాల్లో పగ్ మార్కుల ఆధారంగా పెద్దపులి సంచారం ఉన్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో కొవ్వాసి దూలయ్య, మల్లం కాంతమ్మలకు చెందిన మూడు ఆవులపై పెద్దపులి దాడి చేయగా, వాటిలో ఒకటి సూడి ఆవుగా అధికారులు నిర్ధారించారు. ఈ విషయమై ఏలూరు జిల్లా అటవీ శాఖాధికారి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, కావడిగుండ్ల అటవీ ప్రాంతంలో లేగ దూడను చంపిన అనంతరం పెద్దపులి పందిరిమామిడిగూడెం--నాగవరంముతా రిజర్వ్ అటవీ ప్రాంతంలోకి ప్రవేశించినట్లు పగ్ మార్కుల ఆధారంగా నిర్ధారించినట్లు తెలిపారు. ప్రస్తుతం పందిరిమామిడిగూడెం గ్రామం, బుట్టాయిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం రేంజ్ పరిధిలో పెద్దపులి సంచారం కొనసాగుతున్నట్లు అంచనా వేశారు. వచ్చిన దారినే తిరిగి అడవిలోకి వెళ్లే అవకాశమున్నట్లు కూడా పేర్కొన్నారు.

## మైకు, టాంటాం ద్వారా అప్రమత్తం

పరిస్థితి దృష్ట్యా పందిరిమామిడిగూడెం, ఇనుమూరు, గాడిదబోరు, అంతర్వేదిగూడెం సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలను మైకు, టాంటాం ద్వారా అప్రమత్తం చేసినట్లు అటవీ శాఖ తెలిపింది. ప్రత్యేక అటవీ బృందాలను రంగంలోకి దింపి, కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని పెంచినట్లు వెల్లడించారు. అవసరం లేకుండా అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## పులి సంచారరౌ ప్రజల ప్రాణాలే ప్రధాన్యం

అశ్వారావుపేట--ఏలూరు సరిహద్దుల్లో పెద్దపులి సంచారం కేవలం అటవీ సమస్యగా చూడాల్సిన అంశం కాదు. ఇది గ్రామీణ ప్రజల జీవన భద్రతకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమస్య. ఇప్పటికే గోవులపై వరుస దాడులు జరుగుతున్నాయి. వ్యవసాయ సీజన్ నడుస్తున్న ఈ సమయంలో రైతులు పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. పశువులను మేపలేని దుస్థితిలో పశుపోషకులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. అటవీ శాఖ అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ ప్రాంతం రెండు రాష్ట్రాల పరిధిలో ఉండటంతో సమన్వయం మరింత బలంగా ఉండాల్సిన అవసరం ఉంది. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా, పులిని సురక్షితంగా అడవిలోకి మళ్లించే చర్యలు వేగవంతం చేయాలి. అవసరమైతే ప్రత్యేక నిపుణ బృందాలను రంగంలోకి దించి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలి. ప్రజల ప్రాణాలు, జీవనోపాధి ముఖ్యమా? లేక ఆలస్యమైన చర్యలా? అన్న ప్రశ్నకు సమాధానం చర్యల రూపంలోనే కనిపించాలి. ఇప్పటికైనా సమన్వయంతో, వేగంగా స్పందించకపోతే పరిస్థితి మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉంది. ప్రజల భద్రతే మొదటి ప్రాధాన్యంగా తీసుకుని అధికారులు ముందడుగు వేయాల్సిన సమయం ఇది.



## అధిష్టానం నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** టిఆరస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. మునిసిపల్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బీఆర?స్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మాజీ విప్, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి గురువారం పార్టీ కార్యాలయంలో ఆశావహులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసేందుకు ఉత్సాహం కనబర్చుతున్న వారి ధరఖాస్తులను స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలన చేసినట్లుగా చెప్పారు. ప్రజలతో ఉన్న పరిచయాలు రాజకీయ నేపథ్యం అనుభవం గురించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాము ఇక్కడ సేకరించిన పూర్తి సమాచారాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు నివేదిస్తామని అభ్యర్థులను ఆయనే ఖరారు చేస్తారని వివరించారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు



**ఖమ్మం, మహా:** లింగ నిర్ధారణ పరీక్షలపై జిల్లా ఆరోగ్యశాఖ తీవ్రమైన హెచ్చరికలు చాలు చేసింది. చట్ట విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పని జిల్లా వైద్యాధికారి రామారావు తెలిపారు. జిల్లాలో పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం కింద స్కానింగ్ సెంటర్ల కొత్త నమోదు, రెన్యువల్ ఉద్యోగుల పేర్ల మార్పులు, తొలగింపులకు సంబంధించిన మొత్తం 24 దరఖాస్తులు అందినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వివరాలను తెలిపారు. స్కానింగ్ మెషిన్ల కంపెనీ, మోడల్, సీరియల్ నంబర్ ఆన్?లైన్?లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని, స్కాన్ యంత్రాల స్థలాన్ని మార్పు చేయరాదని స్పష్టంగా తెలిపారు. మొబైల్ స్కానింగ్ మెషిన్లను వాడడం నిషేధమని , ఎక్కడైనా తనీఖీలు చేసినప్పుడు సీరియస్ గా మొబైల్ స్కానింగ్ మెషిన్లను తరలిస్తున్నది గమనించి వాటిని చట్టం ప్రకారం పోలీస్ కేసు నమోదు చేసి సీజ్ చేయాలనీ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో 'ఇచట లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు. చేసినచో చట్టరీత్యా శిక్షార్హులు ' అని నోటీసు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లేకపోతే అది నిబంధనల ఉలంఘనగా పరిగణించబడుతుందని హెచ్చరించారు.



# ఆదివాసి ప్రజల సంక్షేమమే లక్ష్యం

**భద్రాద్రి బ్యూరో, మహా:** ఆదివాసీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చూస్తుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడ్పుల గూడెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్స్ పోక్సో కేసుల గురించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిత్యం హెల్మెట్ ధరించి మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా అక్కడ నివసించే 100 కుటుంబాల వారికి హెల్మెట్లు దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని యువతకు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును ఎస్పీ ప్రారంభించారు. కొమరారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ విధులలో ఉండే అధికారులు సిబ్బంది కొరకు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ క్వార్టర్స్ పనులను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సురేష్, టేకులపల్లి సీఐ సత్యనారాయణ, గుండాల సీఐ తిరుపతి, ఎస్సైలు రాజేందర్, రవూఫ్ లు పాల్గొన్నారు.







# ఆకాష్ అద్భుతం

## అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్?కు ఖమ్మం యువకుడి ప్రతిభ

## న్యూఢిల్లీ, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2026కు గోగినేని ఆకాష్ ఫిల్మ్





**ఖమ్మం కల్చరల్, మహా:** ఖమ్మం మట్టిలో పుట్టిన ప్రతిభ ప్రపంచ వేదికపై మెరిసింది. నగరానికి చెందిన గోగినేని ఆకాష్ రూపొందించిన “లూనా” అనే నాలుగు నిమిషాల షార్ట్ ఫిల్మ్, ఖమ్మం జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. చిన్నప్పటి నుండి సినిమా రంగంపై ఉన్న మక్కువను, తన వృత్తిపరమైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) నైపుణ్యాన్ని జోడించి ఆకాష్ సృష్టించిన ఈ దృశ్య కావ్యం ఇప్పుడు సినీ ప్రముఖుల ప్రశంసలు అందుకుంటోంది.

### 60 దేశాల పోటీని తట్టుకొని..

న్యూఢిల్లీ వేదికగా జరగనున్న జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్–2026కు ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల నుండి దాదాపు 1000కి పైగా లఘు చిత్రాలు పోటీ పడ్డాయి. అందులో ఆకాష్ రూపొందించిన “లూనా” సందేశాత్మక చిత్రం ప్రదర్శనకు ఎంపికై చరిత్ర సృష్టించింది. ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు న్యూఢిల్లీలో జరగనున్న ఈ వేడుకల్లో “లూనా” ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

### వేయి ఏళ్ల తరువాతి కథ: ‘లూనా’ నేపథ్యం

సాధారణంగా లూనా అంటే అంతరిక్ష ప్రయోగాలు గుర్తుకు వస్తాయి. కానీ, ఆకాష్ దీనిని భవిష్యత్తు కాలానికి ప్రతీకగా చూపించారు.

కథాంశం: నేటి నుంచి సరిగ్గా 1000 ఏళ్ల తర్వాత అంతరిక్షంలో ఏం జరగబోతోంది? అంతరించిపోయిన జీవాన్ని తిరిగి ఎలా సృష్టించవచ్చు? అనే పాయింట్?తో ఈ 4 నిమిషాల వీడియో సాగుతుంది.

సవాళ్లు: ఓరియన్ గ్రహంలోని అగ్నిపర్వత గుహలు, ఆకాశ తిమింగలాల అవశేషాలు, రహస్య ఎనర్జీ కేంద్రాలు వంటి 7 రకాల విచిత్రమైన, ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కొంటూ సాగే ఈ ప్రయాణం ప్రేక్షకులను అబ్బురపరుస్తోంది.

**సాంకేతికత:** ఏఐ టెక్నాలజీని వాడుకుంటూ, వ్యోమగాములు ఎదుర్కొనే ఇబ్బందులను కళ్లకు కట్టినట్లుగా చూపడంలో ఆకాష్ విజయం సాధించాడు.

### చదువుతూనే..ఏఐ ఇంజనీర్‌గా..

ఖమ్మంకు చెందిన గోగినేని కిరణ్ కుమార్ - హిమబిందు దంపతుల కుమారుడైన ఆకాష్, ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రస్తుతం అమెరికాలో ఎం.ఎస్. చదువుతున్నాడు. సినిమా డైరెక్షన్?పై ఉన్న ఆసక్తితో చదువుకుంటూనే ఈ చిత్రాన్ని రూపొందించాడు. తన ప్రతిభతో అమెరికాలోని యూఎస్టీ (ఖు) సంస్థలో ఏఐ ఇంజనీర్?గా ఉద్యోగం కూడా సంపాదించాడు. అటు వృత్తిలో, ఇటు ప్రవృత్తిలో రాణిస్తూ దేశానికి, రాష్ట్రానికి గుర్తింపు తెచ్చిన ఆకాష్?ను జిల్లా ప్రజలు, ప్రముఖులు అభినందిస్తున్నారు. “సాంకేతికతను సృజనాత్మకతతో జోడిస్తే అద్భుతాలు సృష్టించ వచ్చని ఆకాష్ నిరూపించాడు. భవిష్యత్తులో మరిన్ని సందేశాత్మక చిత్రాలు తీసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నిస్తూ ఖమ్మం ఖ్యాతిని మరింత పెంచాలని కోరుకుందాం.”

# ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిష్టాత్మకంగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం వల్ల ప్రమాదాలు జరగవని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు వారు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో భాగంగానే నిత్యం పోలీసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణించటం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, 3టౌన్ సీఐ శివప్రసాద్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, ఎస్సై విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఝార్ఖండ్ ఎన్కౌంటర్ లో అగ్రనేత సహా 15 మంది నక్సల్స్ మృతి



**రాంచీ:** ఝార్ఖండ్ లోని పశ్చిమ సింగ్ భూమ్ జిల్లాలోని సారండా అడవుల్లో నక్సలైట్లకు, భద్రతా బలగాలకు మధ్య గురువారం జరిగిన ఎన్కౌంటర్ లో పదిహేను మంది మావోయిస్ట్ పార్టీ నక్సల్స్ మృతి చెందారు. చోటానాగ్ర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఎన్కౌంటర్ ఘటనను స్థానిక డీఐజీ అనురంజన్ కిస్పోట్టా ధ్రువీకరించారు. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారాం మేరకు సి ఆర్ పి ఎఫ్, ఝార్ఖండ్ పోలీసు అధికారు లు సారండా అటవీ ప్రాంతంలో నక్సల్స్ కదలికలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో కోబ్రా, ఝార్ఖండ్ జాగ్వార్, జిల్లా పోలీసుల జాయింట్ ఆపరేషన్ టీం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టింది. భద్రతా బలగాలలను తమను సమీపించగానే, తమను చుట్టుము ట్టారని గ్రహించిన నక్సల్స్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని పోలీసు అధికారులు వెల్లడిం చారు. నక్సల్స్ కాల్పులను భద్రతా బలగాలు ప్రతిఘటించాయని, చాలా సేపు ఎదురుకాల్పులు జరిగాయని పోలీసులు పేర్కొన్నారు. పరస్పర కాల్పుల్లో భద్రతా బలగాలు పైచేయి సాధించడంతో కొందరు నక్సల్స్ దట్టమైన అడవుల్లోనుంచి తప్పించుకు న్నారని చెప్పారు. ఆ తర్వాత ఘటనా ప్రాంతంలో పదిహేను మంది నక్సల్స్ చనిపోయినట్లు గుర్తించామన్నారు. చనిపో యినవారి వివరాలు సేకరించే ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు.





# మంగాపురంలో ఆటల పోటీలు ప్రారంభించిన సర్పంచ్ అశోక రాణి

**నెలకొండపల్లి, మహా:** మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలోని ఎంపీపీస్ పాఠశాలలో నందు గ్రామ సర్పంచ్ అశోకా రాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . సర్పంచ్ మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదగాలని సూచించారు ఆటల పోటీలు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ, సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి, ఉప సర్పంచ్ నాగరాజు, హెడ్మాస్టర్ ఆనంద్, జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయుడు వెంగళరావు,తదితరులు పాల్గొన్నారువిద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్స్ పొక్సో కేసుల గురించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిత్యం హెల్మెట్ ధరించి మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా అక్కడ నివసించే 100 కుటుంబాల వారికి హెల్మెట్లు దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని యువతకు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును ఎస్పీ ప్రారంభించారు. కొమరారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ విధులలో ఉండే అధికారులు సిబ్బంది కొరకు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ క్వార్టర్స్ పనులను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సురేష్, టేకులపల్లి సీఐ సత్యనారాయణ, గుండాల సీఐ తిరుపతి, ఎస్సైలు రాజేందర్, రవూఫ్ లు పాల్గొన్నారు.

# రామదాసు కు పట్టువస్త్రాలు సమర్పించిన వారసులు



**నేలకొండపల్లి, మహా:** శ్రీ భక్తరామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా పదో తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు గురువారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే జయంతి ఉత్సవాల సందర్భంగా రామదాసు కు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు . నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతీ ఏటా జయంతి ఉత్సవాల కు పట్టు వస్త్రాలు సమర్పించటం అనవాయితీ గా వస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి. పూజారి సామిత్రి రమేష్, వార్డు సభ్యులు కురాకుల ప్రమీలా సామాల కోటేశ్వరరావు, బ్రహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంగువ రామకృష్ణ. గ్రామ పెద్దలు పసుపులేటి ఉపేందర్. కురాకుల నాగేశ్వరరావు. చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ బయ్యారం క్రాస్ రోడ్డు చెత్త సేకరణ పనులు చేపట్టండి



**పినపాక ,మహా:** మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో చెత్తాచెదారం పేరు కొనిపోయి రోడ్డుకు ఇరువైపులా ఉందని వాటిని వెంటనే పంచాయతీ సిబ్బంది తొలగించే కార్యక్రమం చేపట్టాలని వర్తక సంఘం అధ్యక్షులు సురేష్ కోరారు. గురువారం పిరపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ వాగబోయిన చంద్రరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 10వ తేదీ నుండి ఇంతవరకు చెత్త సేకరణ ట్రాక్టర్ ఈ బయ్యారం క్రాస్ రోడ్ కి రాలేదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రోడ్డు ఇరువైపులా వాటర్ బాటిల్స్ సైతం విపరీతంగా ఉంటున్నాయని సందర్భంగా వారు తెలిపారు. గతంలో మేడారం సందర్భంగా ఎంపీవో వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, సెక్రటరీలు డ్రైనేజీ వరకు ఎటువంటి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకున్నారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. రోడ్డు కు డ్రైనేజీ వరకు ఉన్న ఇరువైపులా ఆక్రమిత దుకాణాలు సైతం తొలగించడానికి అధికారులకు వర్తక సంఘం సహాయ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వి రెడ్డి, మురళి,లక్ష్మణరావు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్చి నెల వరకు కొనసాగించాలి

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండలంలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్చి నెలాఖర వరకు కొనసాగించాలని పలువురు రైతులు మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి శారదకు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ నెలాఖరు వరకే పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఉంచుతామని అంటున్నారని అధిక వర్షాల వలన దిగుబడి తక్కువగా ఉండడంతో మార్చి నెల ఆఖరి వరకు పత్తి వచ్చే అవకాశం ఉందని పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఉంచాలని కోరారు. అధిక వర్షాలతో నష్టపోయామని దిగుబడులు లేక ఇబ్బందులు పడ్డామని పత్తి దిగుబడి సకాలంలో పండక కూలీల కొరత కూలీల కొరతతో లేట్ అవుతుందని వివరించారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఐటిసిలో వరుస ప్రమాదాలు



**బూర్గంపహాడ్ మహా:** ఆసియాలోనే అతిపెద్ద కర్మాగారమైన ఐటీసీలో మరోసారి ఓ ప్రముఖ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న భద్రాచలానికి చెందిన వాసు అనే కాంట్రాక్టు కార్మికుడు పనిచేస్తున్న క్రమంలో గురువారం టిప్పర్ హౌస్ లోని కన్వీర్లు కాలు పడి విరిగిందని తోటి కార్మికులు భద్రాచలంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆ కార్మికుడిని హైదరాబాద్కు తరలించినట్లు సమాచారం. ఇటీవల వరుస ప్రమాదాలు జరుగుతున్న యాజమాన్యం కనీస చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించట్లేదని పలువురు ఆరోపిస్తున్నారు. బయట నుంచి వచ్చే వ్యక్తులకు హెల్మెట్ లేకపోతేనే గేటు ముందు ఆపే సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస సేఫ్టీ లేకుండా పనులు చేపిస్తున్న పర్యవేక్షించాల్సిన మేనేజర్లు పర్యవేక్షిస్తున్నారా లేదా అనే అనుమానాలు లేకపోలేదు. ఇటీవల వరుసగా జరుగుతున్న ఈ ప్రమాదాల పై కనీస అవగాహన కార్యక్రమాలైనా నిర్వహిస్తున్న సందర్భాలు కనిపించట్లేదని కాంట్రాక్టు కార్మికులు ఆరోపిస్తున్నారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**మణుగూరు( కొత్తగూడెం లీగల్),మహా:** హత్య కేసులో జీవిత ఖైదీ విధిస్తూ కొత్తగూడెం ప్రధాన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు కు చెందిన మహమ్మద్ మహబూబ్ బాష 25 ఆగస్టు 8 న తాను మణుగూరు పోలీస్ వారికి ఇచ్చిన ఫిర్యాదు లో తన తో కలిసి నలుగురు అన్నదమ్ములు ముగ్గురు అక్క చెల్లెళ్ల ల మీద తన తల్లి ఏం.డి.లాల్ బీ తమ పేరు మీద 12 సంవత్సరంల క్రితం డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేసినద ని అవి అన్నదమ్ము లందరూ సమానంగా పంచుకోమని చెప్పగా హామీ ఇచ్చాను. అని ఫిక్స్ డిపాజిట్ ను రద్దు చేసి డబ్బులు తీసుకోగా 8 లక్షలు రాగా అట్టి డబ్బులు నలుగురం అన్నదమ్ముల పంచుకుందామని మా మూడవ అన్న మహమ్మద్ ఇబ్రహీం సుందరయ్య నగర్ మణుగూరు కు చెందిన మా అన్న మహమ్మద్ ఇబ్రహీం మాపై గొడవ చేస్తూ డబ్బులు నాకు సగం రావాలని నా ఒక్కని కే సగం వాటా ఇవ్వలేదని గొడవ పడ్డాడు అప్పటినుండి మూడవ అన్న మహమ్మద్ ఇబ్రహీం మాపై కక్ష పెంచుకొని మమ్మల్ని చంపుతానని బెదిరించే వాడు. పార్టీ డబ్బులు సగం ఇవ్వలేదని తనతో తన భార్యతో గొడవ పడినాడ ని వారి అంతు చూస్తామని మిమ్మల్ని భూమి మీద బతకానివ్వన ని బెదిరించేవాడ ని సుమారు వారం రోజుల క్రితం కూడా ఇబ్రహీం తన ఇంటి దగ్గరికి వచ్చి బెదిరించాడని తన భార్య హబీబిబి ప్రతి ఈరోజు ఉదయం నీటి పంపు దగ్గరికి వెళ్లి నీళ్లు తీసుకొని వస్తుందని అలాగే 2020 ఆగస్టు 8 న ఉదయం 7:30 కు నీటి కొరకు వెళుచుండ గా వెనుక నుండి మహమ్మద్ ఇబ్రహీం వచ్చి పొడవైన కత్తితో మెడమీద నరికి పారిపోయినాడు. చుట్టుపక్కల వారు 108 ను పిలిపించ గా వచ్చి పరీక్షించగా అక్కడే తన భార్య చనిపోయినదని ఏం.డి.ఇబ్రహీం కు సగం డబ్బులు ఇవ్వలేదని కక్ష పెంచుకొని కిరాతకంగా చంపాడని తగిన చర్య తీసుకోమని మణుగూరు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .ఏ. షూ కూర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారని, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. భాను ప్రకాష్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. మహమ్మద్ ఇబ్రహీం పై నేరాభియోగము రుజువు అయినదని కోర్టు భావించి జీవిత ఖైదు రూ .1,000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పి.వి.డి. లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ప్రస్తుత మణుగూరు ఎస్. హెచ్. ఓ. పి. నాగబాబు కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు,( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పిసి ఎం. అశోక్ లు సహకరించారు.

# కృష్ణారెడ్డి మరణం టీఆర్ఎస్‌పార్టీకి తీరని లోటు



**కారేపల్లి, మహా:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి మరణం టిఆర?స్ పార్టీకి తీరని లోటని,కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గాదేపాడు గ్రామానికి చెందిన దాచేపల్లి కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందాడు.మృతుడు కృష్ణారెడ్డి భౌతికకాయానికి వద్దిరాజు రవిచంద్ర పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.వద్దిరాజు రవిచంద్ర వెంట ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, బీఆర్ఎస్ జిల్లా యూత్ విభాగం నాయకులు ముత్యాల వెంకట అప్పారావు,మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,హనుమకొండ రమేష్,తాత వెంకన్న,బానోత్ రాందాస్, గడిపర్తి వీరన్న, నానబాల మల్లయ్య, సత్యనారాయణ,పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసమే చేతి పంపుకు మరమ్మత్తులు: సర్పంచ్ వెంకటేశ్వర్లు



**కారేపల్లి,మహా:** ప్రజల సౌకర్యం కోసమే మంచినీటి చేతిపంపుకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు తెలిపారు.సింగరేణి మండల పరిధిలోని గిద్దెవారిగూడెం గ్రామపంచాయతీలో గత కొంతకాలంగా వాడుకలోని మంచినీటి చేతిపంపుకు గురువారం రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా చేతిపంపు వాడుకలోకి తీసుకొస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేగల ధనలక్ష్మి,మాజీ సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్,పంచాయతీ కార్యదర్శి రమేష్,గోసి రమేష్, ఈసం రామ్మూర్తి,పాయం రమేష్,మురళి,సురేందర్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# చేతి పంపుకు మరమ్మతులు

**పినపాక, మహా:** మండల పరిధిలోని తోగ్గూడెం పంచాయతీ గోపాలరావు పేట గ్రామం ఎస్టీ గుంపులో చెడిపోయిన చేతి పంపుకు గురువారం మరమ్మత్తులు చేపట్టారు. చేతి పంపు చెడిపోవడంతో కాలనీ వాసులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తోగ్గూడెం ఉప సర్పంచ్ ఆచ్చె నవీన్ ప్రత్యేక చొరవ తీసుకొని కాలనీ వాసుల సమస్యను తెలుసుకొని చేతి పంపుకు మరమ్మతులు దగ్గరుండి చేపించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అచ్చ నవీన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.చేతి పంపు ద్వారా నీళ్లు రావడంతో చుట్టూ పక్కల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశారు.



# సమ్మె కు సిద్ధం కానున్న ఐటీసీ పియస్ పిడి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు

**బూర్గంపహాడ్ మహా:** సమ్మెకు సిద్ధంగా ఉండాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. సారపాక లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీసీ పిఎస్ పిడి కాంట్రాక్టు కార్మికులు 13 వ వేతన ఒప్పంద కాలం ఇంకా 2 నెలల్లో పూర్తి కావస్తున్న పెండింగ్ లో వున్న సమస్యల గురించి పలుమార్లు యాజమాన్యానికి మెమొరండం ఇచ్చిన ఇంతవరకు పూర్తి చేయకుండా ఉండడానికి కారణం తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.14 వ వేతన ఒప్పంద చర్చలు జరుగుతున్న సందర్బంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతన ఒప్పందం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జె ఏసి తో నే జరిపించాలి అని యాజమాన్యానికి, లేబర్ కమిషనర్ కి పలుమార్లు మెమోరండం ఇచ్చిన వారి నుండి ఎటువంటి స్పందన రాకపోవటం పై కాంట్రాక్ట్ కార్మిక జేఏసీ సమ్మె చేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు.కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నీ 14 వ వేతన ఒప్పంద చర్చలకు పిలవకుండా వేతన ఒప్పందం పూర్తి చేసే ఆలోచనలో యాజమాన్యం వారి నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతూ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల గేట్ మీటింగ్ ద్వారా కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ పై జరుగుతున్న దోపిడీ నీ వివరిస్తూ సమ్మె కి సిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో జెఏసి కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి,షేక్ యాకుబ్ పాషా,బెల్లంనాగయ్య, జెఏసిసభ్యులు సిగారపుసతీష్, వలిగొండ వీరన్న, కందాల వెంకట్ రెడ్డి,మరి వెంకటరెడ్డి, జెఏసి సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్

## ఏసీబీ అధికారుల విచారణలో వెలుగులోకి నిజాలు



**భద్రాచలం మహా:** భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఎసర ఖదీర్‌ను గురువారం నాడు అరెస్ట్ చేశారు.విచారణ అనంతరం ఏసీబీ, డీఎస్పీ రమేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. భద్రాచలం సబ్ రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న ఖదీర్,గతంలో బూర్గంపాడు మండలంలో సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్నప్పుడు 2025 జూన్ నెలలో ఆకస్మికంగా ఏసీబీ దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అప్పుడు నిర్వహించిన తనిఖీల్లో ఎసర బ్యాంకు ఖాతాకు పలు అకౌంట్స్ నుంచి నగదు బదిలీ అయిందని వాటిలో కార్యాలయం సిబ్బంది అకౌంట్లు కూడా ఉన్నాయని, నగదు బదిలీ జరిగినవి లంచంగా స్వీకరించినట్లు తెలియడంతో గురువారం పూర్తి స్థాయి విచారణ చేపట్టడం జరిగిందని అన్నారు.తమ విచారణలో నిజాలు బయటపడటంతో ఎస్ ఆర్ ఓ ఖధీర్ ని అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చనున్నట్లు పేర్కొన్నారు.

# బాలపేట అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహణ



**తల్లాడ మహా:** తల్లాడ మండలం బాలపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం సర్పంచ్ చేతుల మీదుగా జరిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈరోజు పిల్లల అక్షరాస్యత రేటు,ఆరోగ్య స్థితిగతులు పెరిగాయంటే కేవలం అంగన్వాడి కేంద్రాల పనితీరేనని ఆమె అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో అంగన్వాడి కేంద్రాలు సమగ్రాభివృద్ధి చెందాలన్న ముఖ్య ఉద్దేశంతో ఆరోగ్యలక్ష్మి అనే కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ద్వారా సంపూర్ణ అక్షరాస్యత,ఆరోగ్య స్థాయిలను పెంచేందుకు ఉపయోగపడుతుందని,అంతే కాకుండా పిల్లలను ఫ్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ద్వారా వారిని ప్రైమరీ ఎడ్యుకేషన్ కి సన్నద్ధం చేయించేందుకు ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. గర్భిణీలకు,బాలింతలకు చంటి పిల్లలకు పోషకాహారాలు అందించేందుకు ప్రత్యేక విధివిధానాలతో ఈ కమిటీ పని చేస్తుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ అమరయ్య, మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్, ఆయా,గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లలు స్థానికులు ఉన్నారు.

# సింగరేణిని లూటీ చేస్తున్న ప్రభుత్వాలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని లూటీ చేస్తున్నాయని, ప్రభుత్వ బకాయిలు చెల్లించకపోవడంతో సింగరేణి సంస్థకు ప్రమాదం పొంచి ఉందని సింగరేణి పరిరక్షణకై సీఐటీయూ రాష్ట్ర మహాసభలలో పలు తీర్మానాలు చేసినట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు తెలిపారు. గురువారం కొత్తగూడెం సింగరేణి కాలరీస్ వింప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింసగరేణి కోల్ బెల్ట్ ఏరియాలోని మందమర్రిలో 17వ రాష్ట్ర మహాసభలు ఈనెల 18వ తేదీన జరిగాయని ఈ మహాసభలలో నూతన నాయకత్వంతో పాటు అనేక సింగరేణి కార్మికుల సమస్యలపైన సింగరేణి సంస్థ పరిరక్షణకై చర్చించిన అంశాలు వివరించారు. కార్మిక హక్కుల కోసం, సొంత ఇంటి పథకం అమలు కోసం పోరాటం చేయాలని తీర్మానం చేశారు. సింగరేణికి ప్రమాదం పొంచి ఉన్నదని దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలేనని ఆరోపించారు. గత 15 ఏండ్లుగా సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి 80,400 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. కేంద్రం సింగరేణికి ఒక్క పైసా ఇవ్వలేదని ఆరోపించారు. జెన్కో సంస్థ నుండి రావాల్సిన సుమారు రూ.48,260 కోట్లు చెల్లించకుండ కాలయాపన చేయడం వలన సంస్థతీవ్రంగా నష్ట పోతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కోల్ బ్లాక్ విషయంలో అనేక ఆటంకాలు కలిపిస్తున్నాయని విమర్శించారు. కోయగూడెం ఓసి-3 బ్లాక్, సత్తుపల్లి ఓసి-3 బ్లాక్లను తక్కించుకున్న ప్రయివేట్ సంస్థలు రెండు బ్లాక్ నుండి మూడు సంవత్సరాల కాలంలో ఒక్క బొగ్గు పెల్లకూడా ఉత్పత్తి సాధించలేదని తెలిపారు. నిబంధనల ప్రకారం వెంటనే టెండర్ రద్దు చేసి సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు ఎందుకు చేయకుండా తాత్సారం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వానికి సింగరేణి మధ్య ఏదో ఉందని, మొత్తం ప్రయివేటు వాళ్ళకి అప్పు చెప్పాలని కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కోయగూడెం 1/70 చట్ట పరిధిలో ఉంది కాబట్టి దాన్ని సింగరేణి గాని, ట్రైబుల్ సొసైటీ వాళ్ళు నడిపించాల్సి ఉంది. బొగ్గు తీసే అపార అనుభవం కలిగిన సింగరేణి సంస్థకే ఇవ్వాలని సిఐటియూ కోరుతుందని తెలిపారు.

# సమ్మక్క తల్లిని దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే



**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పడమట నర్సాపురంలో జరుగుతున్న సమ్మక్క సారక్క తల్లుల జాతర రెండవ రోజు కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గురువారం ఆదివాసి సాంప్రదాయాలతో గద్దె పైకి వస్తున్న సమ్మక్క తల్లికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివాసి సాంప్రదాయ కొమ్ము నృత్యంతో ఘనస్వాగతం పలికారు. గద్దెపై కొలువుదీరిన వనదేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి ఆదివాసీలు తమ సాంప్రదాయ పద్ధతులలో ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల చల్లని చూపు మన వైరా నియోజకవర్గంపై ఉండాలని కోరారు. ప్రజలందరూ శాంతులతో ఆయురారోగ్యాలతోటి ఉండేలాగా చూడాలని దేవతలను వేడుకున్నారు. భవిష్యత్తులో దేవాలయ అభివృద్ధికి అన్ని విధాల తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్, మహిళా అధ్యక్షురాలు ప్రియాంక, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు, రామాలయ కమిటీ చైర్మన్ లేళ్ళ అప్పిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, గ్రామ కార్యదర్శి బి హారిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, మెంతుల కృష్ణ, ఆర్కే నాయుడు, వేల్పుల నరసింహారావు తోపాటు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, పార్టీ శ్రేణులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.











# క్లస్టర్ స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలు ప్రారంభం

## ఆటలను ప్రారంభించిన సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి







**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పడమట నర్సాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, గ్రామ ఉప సర్పంచ్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ తో కలసి గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి ప్రారంభించారు. క్లస్టర్ స్థాయి క్రీడల్లో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిని జట్లుగా విభజించి వారి మధ్య కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అదేవిధంగా స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడంతోపాటు, దేహదారుడ్యానికి, జాతీయ భావాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. శుక్రవారం కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, కావున క్లస్టర్ పరిధిలోని వాలీబాల్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసీరామ్, కార్యదర్శి బి హారిక, వార్డు సభ్యులు సుహాసిని, మమత, నాగమణి తో పాటు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం



**ఖమ్మం, మహా:** తేదీ 21 22 జనవరి 2026న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. రెండు రోజులుగా దాదాపు 15 సెషన్లుగా సుమారు 200 మంది ఎండ్లురి సుధాకర్ గారి సాహిత్యం పై పరిశోధనా పత్రాలను సమర్పించారు. దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వెయ్యి మందికి పైగా అతిథులు, పుర ప్రముఖులు సాహితీ ప్రియులు, కవులు, రచయితలు, విద్యవేత్తలు, రాజకీయ నాయకులు, కళాకారులు పాల్గొన్నారు మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థినులు ఎంతో ఆసక్తితో పాల్గొని సాహిత్యాన్ని ఆకలింపు చేసుకున్నారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ జాతీయ సాహిత్య సదస్సు మొదటి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విమర్శకులు ముఖ్య ప్రసంగీకులు శ్రీ గుంటూరు లక్ష్మీనరసయ్య గారు మాట్లాడుతూ ఏండ్లురు సాహిత్యం దళిత జాతికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సుపరిచితమైందే వారి సాహిత్యంలో ఎందరో పరిశోధనలు తయారయ్యారని ఎన్నో ఉత్తమ రచనలు చేశారని దళిత సాహిత్యానికి చుక్కని అని కొనియాడారు. ముగింపు సెషన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్ గారు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దళిత సాహిత్యంలో పేరెన్నిక గన్న కవి ,రచయిత కీర్తిశేషులు ఎండ్లూరి సుధాకర్ గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ చేకూరి రమేష్ గారు ,మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర గారు, లెక్చరర్ పేరెల్లి శ్రీను గారు, నిర్వాహకులుగా వ్యవహరించి సభను ముందుండి నడిపించుటలో తోడ్పాటున అందించారు . ఈ వేదిక పైనుండి అనేక పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏండ్లూరి సుధాకర్ గారి కుమార్తె మానస గారు, రచయిత్రి జూపాక సుభద్ర గారు, వై చిన్నప్పయ్య గారు ,పరంజ్యోతి గారు, జీవన్ కుమార్ గారు ,డాక్టర్ ప్రవీణ్ కుమార్ గారు, డాక్టర్ ఎన్ గోపి గారు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వెలుగులు

**దమ్మపేట, మహా:** గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన అత్యాధునిక హైమాస్ట్? లైట్లను గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. దీనితో ఒక్కసారిగా చీకటి పడ గానే పాఠశాల ప్రాంగణం వెలుగులతో నిండి పోవడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేవలం లైట్లే కాకుండా ఐటీడీఏ నిధులతో పాఠశాల మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా టీచర్? క్వార్టర్ల నిర్మాణాన్ని చేపట్టారు. గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

### విద్యార్థినిలకు షట్టర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విద్యార్థులకు చలికి చదువులకు ఆటంకం కలగకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో షట్టర్లను అందించడంతో. ఎమ్మెల్యే ఆదినారాయణ విద్యార్థినిలకు షట్టర్లను పంపిణీ చేశారు .

### కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయ బృందం

పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు నాగమణి మరియు ఇతర సిబ్బంది ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి పనులను చెప్పటడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.